క్లుప్తంగా

మూతబడిన పాఠశాల రీఓపెన్



బయ్యారం: మండలకేంద్రంలోని ఐజీ రోడ్డులో కొన్ని సంవత్సరాలుగా మూతబడిన ప్రాథమిక పాఠశాలను మంగళవారం ఎంఈఓ దేవేంద్రాచారి రీ ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉపాధ్యాయులు రాజు, బేబీ దంపతులు ప్రత్యేక చొరవ తీసుకొని విద్యార్థుల తల్లిదండ్రులను ఒప్పించి ఈరోజు 9 మంది విద్యార్థులను చేర్పించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో భద్రునాయక్, రూప్లా, బాలు, రామారావు, మౌలా, తదితరులు పాల్గొన్నారు.

సీనియర్ సివిల్ జడ్జి సురేష్‌కు సన్మానం



మహబూబాబాద్ రూరల్: హైదరాబాదుకు బదిలీపై వెళ్తున్న సీనియర్ సివిల్ జడ్జి సి.సురేష్‌కు న్యాయశాఖ ఉద్యోగులు జిల్లా కోర్టు ఆవరణలో మంగళవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో చీఫ్ అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఎం.క్రాంతికుమార్, న్యాయశాఖ జిల్లా ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు పోలేపల్లి శ్రీనివాస్, సీనియర్ సూపరింటెండెంట్ నరసింహమూర్తి, శైలజ, సంతోష్ పాల్గొన్నారు. టీఎస్ సీపీఎస్‌ఈయూ ఆధ్వర్యంలో జడ్జి సురేష్‌ను సన్మానించి జ్ఞాపిక అందజేశారు.

జిల్లా కమిటీ ఎన్నిక



శ్రావణ్, అధ్యక్షుడు

నెహ్రూసెంటర్: భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులుగా వెలుగు శ్రవణ్, మంద శంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఎస్‌కె జానీ ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలో ఇటీవల కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మల్లికంటి వెంకన్న, శ్రీనివాస్, బల్లెం శ్రీకాంత్, ఎండీ.మహమూద్, సహాయ కార్యదర్శులుగా కూరాకుల పాల్, జలగం శ్రీనివాస్, కోశాధికారిగా జలగం ప్రవీన్ ఎన్నికయ్యారు.

సభకు ఆర్టీసీ బస్సులు ఇవ్వడం లేదు



డోర్నకల్: బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభకు డోర్నకల్ నియోజకవర్గం నుంచిప్రజలను తరలించేందుకు డబ్బులు చెల్లించినా ఆర్టీసీ బస్సులు ఇవ్వడం లేదని మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ తెలిపారు. డోర్నకల్‌లో మంగళవారం ఆయన మాట్లాడుతూ.. డోర్నకల్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ సభకు ఆర్టీసీ బస్సులను ఇవ్వక పోగా ప్రైవేట్ విద్యా సంస్థలకు చెందిన బస్సులను వాడుకోకుండా ప్రభుత్వ పెద్దలు వారిని బెదిరింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. డోర్నకల్ నియోజకవర్గం నుంచి బీఆర్ఎస్ సభకు పది వేల మందిని తరలించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ చేరెడ్డి బిక్షంరెడ్డి, నాయకులు కత్తెరసాల విద్యాసాగర్ పాల్గొన్నారు.

కేసీఆర్‌తోనే అభివృద్ధి సాధ్యం

మహబూబాబాద్: మాజీ సీఎం కేసీఆర్‌తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం మానుకోట మండలంలోని జర్పుల తండాకు చెందిన పలువురు నాయకులు మాజీ ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు లూనావత్ అశోక్, వెంకన్న, వెంకట్‌రెడ్డి, దాము పాల్గొన్నారు.

గుడుంబా స్థావరాలపై దాడులు

బయ్యారం: మండలంలోని మూలపోచారం, గంధంపల్లి, కొత్తపేటలోని నాటుసారా స్థావరాలపై ఎక్సైజ్ పోలీసులు దాడులు నిర్వహించి రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. వివరాలు ఇలా ఉన్నాయి. మహబూబాబాద్ ఎక్సైజ్ స్టేషన్, డీటీఎఫ్ సిబ్బంది ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గ్రామాల్లో దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 8లీటర్ల నాటుసారా, 30కిలోల బెల్లంను స్వాధీనం చేసుకొని 500లీటర్ల బెల్లం పానకంను ధ్వంసం చేశారు. నాటుసారా రవాణాకు ఉపయోగిస్తున్న రెండు ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకొని ఇరువురిపై కేసులు నమోదు చేసి తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశారు. కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐలు చిరంజీవి, నీరజ, ఎస్సైలు కీర్తి, మౌనిక, కానిస్టేబుల్స్ యాదగిరి, రాజు, శ్రీనివాస్, ఇబ్రహీం పాల్గొన్నారు.

ఇంటర్ ఫలితాల్లో విద్యార్థుల ప్రతిభ


సంగీత(986)


సునీత(984)


నాగేశ్వరి(980)


శశిధర్(977)


చరణ్య(974)


చరణ్(968)


వివేక్ కుమార్(963)


శ్రీజ(956)


అంజలి(953)


అరవింద్(946)


అర్చన(916)


శ్రీవల్లి(479)


సురేష్(458)


ప్రశాంత్(429)

గూడూరు: ఇంటర్ ఫలితాలను రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం విడుదల చేసింది. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరంలో 61మందికి గాను 44మంది ఉత్తీర్ణులయ్యారు. ఎంపీసీలో సంకిత, సల్మాన్‌ఖాన్‌కు 423 సాధించారు. ద్వితీయ సంవత్సరంలో 59మందికి గాను 53 మంది ఉత్తీర్ణులయ్యారు. బైపీసీలో కె. చరణ్య 974 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ పరశురాములు తెలిపారు. బ్రాహ్మణపల్లి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో మొదటి సంవత్సరంలో 34 మందికి గాను 29 మంది, ద్వితీయ సంవత్సరంలో 34 మందికి 34 మంది ఉత్తీర్ణులయ్యారు.

కురవి: మండల కేంద్రంలోని ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్‌కు చెందిన విద్యార్థినులు ఏ.సంగీత(986/1000), పి.సమీర(982), టి.శ్రీజ(962), మంజుల(982), మహాలక్ష్మీ(980), ఏ.దివ్య(బైపీసీ సెకండ్ 971) మార్కులు సాధించారు. నేరడ మోడల్ స్కూల్ విద్యార్థులు వడ్లకొండ వివేక్ కుమార్ (963), దూదికట్ల నిత్యశ్రీ(962), గులగట్టు ఏంజెల్(953), గుడె వర్షిత(952) మార్కులు సాధించారు.

కేసముద్రం: ఇనుగుర్తి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల కళాశాలకు చెందిన విద్యార్థినులు వాంకుడోత్ అంజలి (953), శ్రీవల్లి (479) మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ జయశ్రీ తెలిపారు.

నర్సింహులపేట: మండల కేంద్రంలోని మోడల్ స్కూల్ విద్యార్థి బారి అరవింద్ (946), చరణ్‌కు 914, అకాస్‌కు 906 మార్కులు వచ్చాయి.

గార్ల: గార్ల ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని ఎంపీసీలో టి.శ్రీజ (956), సీఈసీలో వెంగలి సాయి (898) మార్కులు, బి.వినీల 425, మన్విత 374 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ రాజకుమారి మంగళవారం తెలిపారు.

నెల్లికుదురు: స్థానిక ఆదర్శ పాఠశాల విద్యార్థిని జి.అఖిల 435, నందిని 418 మార్కులు సాధించారు. అర్చన 916, ఉపేందర్ 886 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ ఉపేందర్‌రావు తెలిపారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థిని భరత్ 866, అసల్ల తరుణ్ 422 మార్కులు వచ్చాయి.

కొత్తగూడ: మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థి చరణ్ 968 మార్కులు, పూజ 947 మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో యశ్వంత్ 440, జయంత్ 421 మార్కులు సాధించించారు.

తొర్రూరు రూరల్: తొర్రూరు పట్టణంలోని సంక్షేమ బాలికల గురుకుల కళాశాల విద్యార్థిని సునీత 984 మార్కులు సాధించి తన సత్తాను చాటింది.

డోర్నకల్: మండలంలోని చిలుకోడు మోడల్ స్కూల్ విద్యార్థి కె.శశిధర్ 977 మార్కులు, ఏ.అనన్య 944 మార్కులు సాధించారు. ఫస్టియర్ విద్యార్థి బి.ప్రశాంత్ 429 మార్కులు సాధించాడు.

మరిపెడ/మరిపెడ రూరల్: మరిపెడ మండల కేంద్రంలోని మోడల్ జూనియర్ కళాశాల విద్యార్థులు ఏ.అజయ్ కుమార్(462), బి.అఖిల(384), హరీశ్ కుమార్(431), జె.నాగేశ్వరి(980), సట్టు రోజా(9750), హతిరామ్(836) మార్కులు సాధించారు. మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాల/జూనియర్ కళాశాలలో భూక్య సురేష్(458), డి.వంశీ(913) మార్కులు సాధించారు. ప్రథమ సంవత్సరంలో 63.63 శాతం, ద్వితీయ సంవత్సరంలో 75.47 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు.

బయ్యారం: మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు ద్వితీయ సంవత్సరం ఫలితాల్లో 76శాతం, ప్రథమ సంవత్సరంలో 40శాతం ఉత్తీర్ణత సాధించారు. ఎండీ.అంజుమ్ 752, బి.జీవనజ్యోతి 732, జి.సరస్వతి 328, భవాని 297 సాధించారు.

చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి

కేసముద్రం: గడ్డిమందు తాగిన ఓ వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన సంఘటన ఇనుగుర్తి మండలం తారాసింగ్‌తండాజీపీ శివారు బావోజీతండాలో చోటుచేసుకుంది. ఎస్సై మురళీధర్‌రాజు తెలిపిన వివరాల ప్రకారం.. తండాకు చెందిన నూనావత్ కీమా(70) అనే వ్యక్తి పక్షవాతంతో బాధపడుతున్నాడు. ఈక్రమంలో జీవితంపై విరక్తి చెందిన అతడు ఈనెల 19న గడ్డిమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. చికిత్స నిమిత్తం మానుకోట జనరల్ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో సోమవారం రాత్రి మృతి చెందాడు. మృతుడి కుమారుడు నూనావత్ వెంకన్న ఇచ్చిన ఫిర్యాదు మేరకు మంగళవారం కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

జీవంజిపల్లిలో వివాహిత..

గార్ల: మానసికస్థితి సరిగా లేకపోవడంతో ఇంట్లో వంట చేసేందుకు గ్యాస్ వెలిగిస్తుండగా ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకొని శరీరం కాలిపోవడంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతూ ఓ వివాహిత మృతిచెందిన సంఘటన మంగళవారం జీవంజిపల్లిలో చోటుచేసుకుంది. పోలీసుల కథనం ప్రకారం వివరాలిలావున్నాయి. గార్ల గ్రామ పంచాయతీ జీవంజిపల్లి గ్రామానికి చెందిన జంద్యాల వసంత (34) ఐదేళ్లుగా మానసికస్థితి సరిగా లేదు. ఈనెల 10వ తేదీన ఇంట్లో గ్యాస్‌స్టౌవ్ వెలిగిస్తుండగా ప్రమాదవశాత్తు చీరకు నిప్పంటుకోగా ఆమె శరీరం కాలిపోయింది. హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తెల్లవారు జామున మృతిచెందినట్లు ఎస్సై ఎస్‌కె రియాజ్ పాషా వెల్లడించారు.

గీతకార్మికులపై దాడులను అరికట్టాలి


మాట్లాడుతున్న రమణ

డోర్నకల్: గీత కార్మికులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టాలని గీత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మేకపోతుల రమణ డిమాండ్ చేశారు. మండలంలోని గొల్లచర్ల గ్రామంలో మంగళవారం జరిగిన సంఘం మండల కమిటీ సమావేశంలో రమణ మాట్లాడుతూ.. నిజామాబాద్ జిల్లా తాళ్ల రాంపూర్ గ్రామంలో విలేజ్ డెవలప్‌మెంట్ కమిటీ గీత కార్మికులను సాంఘిక బహిష్కరణ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. గ్రామంలో మహిళలను అవమానించి, తాటివనాన్ని దహనం చేసిన వీడీసీ సభ్యులపై పోలీసులు ఇప్పటి వరకు చర్యలు తీసుకోలేదన్నారు. తాళ్ల రాంపూర్ గీత కార్మికులకు, మహిళలకు ధైర్యం కల్పించేందుకు ఈనెల 25న చేపట్టిన చలో తాళ్ల రాంపూర్ కార్యక్రమాన్ని సంఘాలు విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సంఘం జిల్లా కార్యదర్శి గౌని వెంకన్న, మండల అధ్యక్షుడు మేకపోతుల అంజయ్య, గాదె నాగేశ్వర్‌రావు, లక్ష్మినారాయణ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ వైఫల్యంతోనే నీటి ఎద్దడి

నెల్లికుదురు: ఎండాకాలంలో మండలంలోని వివిధ గ్రామాలల్లో ఏర్పడుతున్న తాగునీటి ఎద్దడి అధికారుల విఫలం కాదని ముమ్మాటికి ప్రభుత్వ వైఫల్యమేనని బీఆర్ఎస్ జిల్లా నాయకుడు నల్లాని నవీన్‌రావు అన్నారు. మండల కేంద్రంలోని విశ్రాంతి భవనంలో మంగళవారం ఆయన మాట్లాడారు. గ్రామాలల్లో సర్పంచ్‌లు లేకపోవడంతో పాలన అగమ్యగోచరంగా మారిందన్నారు. ఈనెల 27న హన్మకొండలో జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి, నాయకులు రమేశ్, వివేక్ పాల్గొన్నారు.

చట్టం రద్దయ్యే వరకు పోరాటం


మాట్లాడుతున్న ఇక్బాల్

మహబూబాబాద్ రూరల్: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు చట్టం రద్దయ్యే వరకు పోరాటం కొనసాగుతుందని జిల్లా వక్ఫ్ బోర్డు పరిరక్షణ కమిటీ కన్వీనర్ మహమ్మద్ ఇక్బాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మహబూబియా మసీదులో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. వక్ఫ్ బోర్డు సవరణ చట్టం బిల్లు రద్దు కోసం ప్రజాస్వామ్య, పరిరక్షణలో భాగంగా జిల్లా కేంద్రంలో సోమవారం జరిగిన జరిగిన ర్యాలీకి మద్దతు తెలిపిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలుపుతున్నామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఫరీద్, ఖలీల్, ముఫ్తీ ఆలంగీర్, అబ్దుల్ హమీద్, సయీద్ అహ్మద్ రిజ్వీ, ఇస్మాయిల్ నాయక్, అసద్, మహబుబ్ పాషా పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి

● ఎమ్మెల్యే మురళీనాయక్


శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

గూడూరు: విద్యాభివృద్ధే లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మురళీనాయక్ అన్నారు. మండలంలోని పొనుగోడు జెడ్పీహెచ్ఎస్‌లో మంగళవారం రూ.54లక్షల పీఎంశ్రీ నిధులతో చేపట్టనున్న అదనపు తరగతి గదుల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా మాట్లాడుతూ.. సీఎం రేవంత్‌రెడ్డి ప్రభుత్వం పాఠశాలలో విద్యతోపాటు పోషకాలతో కూడిన మధ్యాహ్న భోజనం అందిస్తుందన్నారు. అందుకోసం మెనూ చార్జీలు పెంచిందన్నారు. ప్రతీ పేద విద్యార్థికి విద్యనందించాలనే సంకల్పంతో బలోపేతం చేస్తుందన్నారు. అనంతరం ఐకేపీ ఆధ్వర్యంలో గూడూరు సమీపంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, డీఈఓ రవీందర్‌రెడ్డి, డీఈ అరుణ్‌కుమార్, హెచ్ఎం సురేష్, పూల్‌సింగ్, వాంకుడోతు కొమ్మాలు, బొల్లికొండ మధుగౌడ్ పాల్గొన్నారు.

ధరిత్రి దినోత్సవం



కేసముద్రం: ధరిత్రి దినోత్సవం సందర్భంగా మండలంలోని కల్వల గ్రామంలో జెడ్పీహైస్కూల్ విద్యార్థులు మంగళవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. భూమిని కాపాడుకుంటేనే భవిష్యత్ తరాలకు రక్షణ అంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎం రాచకొండ యాకాంబ్రం, బేతి సత్యనారాయణ, తండా సదానందం, వేముల నాగేందర్, రాగి భిక్షపతి, మహంకాళి ఏకాంబ్రం పాల్గొన్నారు.

మహబూబాబాద్ రూరల్: ధరిత్రి దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ మండలంలోని కంబాలపల్లి జెడ్పీహెచ్ఎస్ పాఠశాలలో విద్యార్థులు చెట్లకు క్యూఆర్ కోడ్ జనరేట్ చేసి కట్టారు. కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్ఎం ఎండీ సోహన్, ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డి, శ్రీనివాస్, తిరుపతి, శోభారాణి, సతీష్, సోమేశ్వర్, ఝాన్సీ, మల్లారెడ్డి పాల్గొన్నారు.

రూ.10వేల విరాళం

కేసముద్రం: మున్సిపాలిటీ పరిధిలోని ధన్నసరి గ్రామ మాజీ సర్పంచ్, సొసైటీ డైరెక్టర్ కొంద్రెడ్డి శ్రీవాణి, రవీందర్‌రెడ్డి దంపతుల కుమారుడు హర్షరెడ్డి పుట్టినరోజు సందర్భంగా, గ్రామంలోని ఆంజనేయస్వామి ఆలయానికి రూ.10,016ల విరాళాన్ని మంగళవారం అందజేశారు.

పాఠశాల అభివృద్ధికి ఆర్థికసాయం

బయ్యారం: మండలంలోని జీకే పేట ప్రాథమిక పాఠశాల అభివృద్ధికి గ్రామానికి చెందిన దబ్బ రమేశ్ రూ.32వేలను మంగళవారం అందజేశాడు. కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎం వెంకటేశ్వర్లు, దాతలు నాగయ్య, ఉపేందర్, వెంకటరమణ పాల్గొన్నారు.

బోర్డు కూల్చివేతపై కేసు నమోదు

మహబూబాబాద్ రూరల్: మహబూబాబాద్ మండలంలోని లక్ష్మీపురం (బి) గ్రామంలో గల క్రీడా ప్రాంగణం బోర్డును కూల్చివేసిన ఘటనలో కేసు నమోదు చేసి విచారణ చేస్తున్నట్లు రూరల్ ఎస్సై వి.దీపిక మంగళవారం తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు క్రీడాప్రాంగణం నేమ్ బోర్డును ధ్వంసం చేసినట్లు గ్రామపంచాయతీ కార్యదర్శి కుమారస్వామి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు.

కష్టపడి చదివితే ఉత్తమ ఫలితాలు

మహబూబాబాద్ అర్బన్: విద్యార్థులు కష్టపడి

సంక్షిప్త సమాచారం

చదివితే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చని డీఐఈఓ మదార్‌గౌడ్ అన్నారు. ఇంటర్ ఫలితాల్లో శ్రీచైతన్య విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించిన క్రమంలో డీఐఈఓను మార్యాదపూర్వకం కలిశారు.

గడ్డివాము దగ్ధం

కురవి: మండలంలోని నల్లెల్ల శివారు సూర్య తండాకు చెందిన తేజావత్ శ్రీను అనే రైతు తన ఐదు ఎకరాల పొలానికి సంబంధించిన గడ్డిని వామిగా పేర్చుకున్నాడు. తండాలో కోతులను తరిమేందుకు కొంత మంది వ్యక్తులు టపాసులు పేల్చారు. దీంతో నిప్పు రవ్వలు గడ్డివామిపై పడ్డాయి. మంటలు వ్యాపించి గడ్డివాము కాలిపోయింది. అగ్నిమాపక సిబ్బంది వచ్చి మంటలను ఆర్పారు. రూ.70వేలు నష్టం వాటిల్లిందని బాధితుడు విలపించాడు.

కొనుగోలు కేంద్రం ప్రారంభం

కురవి: మండల కేంద్రంలోని నాగేంద్ర స్వామి ఆలయ ఆవరణలో కురవి సొసైటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సొసైటీ చైర్మన్ దొడ్డ గోవర్ధన్‌రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ నల్లు సుధాకర్‌రెడ్డి మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో సొసైటీ మేనేజర్ రమేశ్, నర్సింహారెడ్డి, చల్లగుండ్ల సత్తమయ్య, అవిరె మోహన్‌రావు, పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

కేసముద్రం: మండలంలోని కల్వల గ్రామానికి చెందిన మూరగుండ్ల అనంతరాములు ఇటీవల అనారోగ్యంతో బాధపడుతూ ఆస్పత్రిలో చికిత్స పొందాడు. ఈమేరకు కేసముద్రం మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి సీఎం రిలీఫ్ ఫండ్ కింద వచ్చిన రూ.3లక్షల చెక్కును మంగళవారం బాధిత కుటుంబానికి అందజేశాడు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు గండి శ్రీనివాస్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ఎల్లగౌడ్, గంట బాలకృష్ణారెడ్డి, పెదగోని రవి, మోడెం వెంకటేశ్వర్లు, పోడేటి దినేష్ పాల్గొన్నారు.

రజతోత్సవ సభను విజయవంతం చేద్దాం..

పెద్దవంగర: హన్మకొండ జిల్లా ఎల్కతుర్తిలో ఈనెల 27న నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభకు పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్దసంఖ్యలో తరలివచ్చి విజవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, పాలకుర్తి దేవస్థాన చైర్మన్ రామచంద్రయ్య శర్మ పిలుపునిచ్చారు. మంగళవారం సభ వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు, కార్యక్రమంలో నాయకులు సంజయ్, సోమనర్సింహారెడ్డి, సుధీర్, సమ్మయ్య, విజయ, రాము, భిక్షపతి, రాజు, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీడీఓకు వినతి

గార్ల: ఉపాధి పథకం పని ప్రదేశాల్లో కూలీలకు కనీస సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఏఐకేఎంఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీఓ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా సహాయ కార్యదర్శి జి.సక్రు మాట్లాడారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఎంపీడీఓ మంగమ్మకు అందజేశారు.

రేపు ఉచిత కంటి ఆపరేషన్లు

మరిపెడ రూరల్: ఈనెల 24న మండలంలోని అబ్బాయిపాలెం గ్రామ పాఠశాలలో నిర్వహించే ఉచిత కంటి ఆపరేషన్లను సద్వినియోగం చేసుకోవాలని ప్రగతి సేవా సమితి జిల్లా కోర్డినేటర్ ఐనాల పరశురాములు మంగళవారం తెలిపారు.

ఉన్నతస్థాయికి చేరుకోవాలి



మహబూబాబాద్ రూరల్: విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఉన్నతస్థాయికి చేరుకోవాలని బ్రాహ్మణపల్లి ప్రాథమికోన్నత పాఠశాల హెచ్ఎం ధరావత్ భద్రు అన్నారు. మంగళవారం పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు మౌనిక, సూర్యప్రకాశ్, పవన్ రాజ్, కృష్ణమూర్తి పాల్గొన్నారు.

పాఠశాల వార్షికోత్సవం

పెద్దవంగర: మండలంలోని అవుతాపురం ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల హెచ్ఎం కలకోట్ల చిరంజీవి అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ అధ్యక్షురాలు గద్దల రాణితో కలిసి జ్యోతి ప్రజ్వలన చేశారు.

సంపూర్ణ ఆరోగ్యమే లక్ష్యం

మరిపెడ రూరల్: చిన్నారులు, గర్భిణులు, బాలింతలు పోషకాహారం లోపాన్ని అధిగమించిడమే సంపూర్ణ ఆరోగ్య లక్ష్యం అని మూన్యతండా అంగన్‌వాడీ టీచర్ కనకమ్మ అన్నారు. మంగళవారం మరిపెడ మండలం నీలికుర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని మూన్యతండ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమాన్ని నిర్వహించారు.

వ్యాపారి మృతి

డోర్నకల్: స్థానిక మెయిన్ రోడ్డుకు చెందిన యువ వ్యాపారి కాలా సందేష్‌కుమార్‌జైన్(మున్నా)(42) ఆదివారం రాత్రి అనారోగ్యంగా మృతి చెందాడు. మాజీ మంత్రి సత్యావతిరాథోడ్, మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, వ్యాపారులు నివాళులర్పించారు.

చైల్డ్‌హెల్ప్‌లైన్‌కు బాలుడి అప్పగింత


బాలుడిని అప్పగిస్తున్న ఆర్పీఎఫ్ పోలీసులు

డోర్నకల్: ఇంటి నుంచి పారిపోయి వచ్చిన బాలుడిని డోర్నకల్ ఆర్పీఎఫ్ పోలీసులు చైల్డ్ హెల్ప్ లైన్ ప్రతినిధులకు అప్పగించారు. డోర్నకల్ రైల్వేస్టేషన్ మూడో నంబర్ ప్లాట్‌ఫారంపై సోమవారం హెడ్ కానిస్టేబుల్ పి.వెంకటేశ్వర్లు విధులు నిర్వహిస్తున్న క్రమంలో పన్నెండేళ్ల బాలుడు అనుమానస్పదంగా కనిపించడంతో ప్రశ్నించగా.. తనది ఏపీలోని తాడెపల్లిగూడెమని, తన పేరు దుర్గాప్రసాద్ కాగా 8వ తరగతి చదువుతున్నానని తల్లిదండ్రులు తిట్టడంతో ఇంటి నుంచి పారిపోయి వచ్చినట్లు బాలుడు తెలిపాడు. మహబూబాబాద్ చైల్డ్‌లైన్‌కు సమాచారం అందించగా చైల్డ్‌లైన్ ప్రతినిధులు సాయిచంద్, ప్రభు సోమవారం రాత్రి ఆర్పీఎఫ్ స్టేషన్‌కు రాగా ఆర్పీఎఫ్ ఎస్సై, హెడ్‌కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు బాలుడిని అప్పగించారు.

దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలి


నెహ్రూసెంటర్: జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు


కురవి: లెనిన్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న నాయకులు


మహబూబాబాద్ రూరల్: కంబాలపల్లిలో..


కొత్తగూడ: వేడుకలు నిర్వహిస్తున్న నాయకులు

లెనిన్ జయంతిని పురస్కరించుకొని మంగళవారం సీపీఐ(ఎంఎల్) ఆవిర్భావ దినోత్సవం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా పార్టీ జెండాను ఎగురవేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ప్రపంచ వ్యాప్తంగా పెట్టుబడిదారి వర్గాలకు వ్యతిరేకంగా పోరాడిన మహా నాయకుడు లెనిన్ అన్నారు. పెట్టుబడిదారి వ్యవస్థలో శ్రామికవర్గం అడుగడుగున దోపిడీకి, అసమానతలకు గురవుతున్నారన్నారు. కార్మికులు, రైతులు, ప్రజలు ఐక్యంగా దోపిడీకి వ్యతిరేకంగా పోరాడాలన్నారు.

– సాక్షి నెట్‌వర్క్

కంప్యూటర్లు, సైకిళ్లు, బెంచీల అందజేత



కేసముద్రం/గూడూరు: కేసముద్రంస్టేషన్ జెడ్పీ హైస్కూల్, కల్వల జెడ్పీ హైస్కూల్, వెంకటగిరి ప్రాథమిక పాఠశాలలకు మిడ్‌వెస్ట్ లిమిటెడ్, తీగల వేణి ఆధ్వర్యంలో రూ.12లక్షల విలువైన 8కంప్యూటర్లు, 50బెంచీలు, విద్యార్థినులకు 110సైకిళ్లను మంగళవారం అందజేశారు. కార్యక్రమంలో మేనేజర్ మూల వినేందర్‌రెడ్డి, అకౌంట్స్ మేనేజర్ గౌండ్ల మల్లయ్య, హెచ్‌ఆర్ రామకృష్ణ, హెచ్ఎంలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే గూడూరు మండలంలోని నాయకపల్లి మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు తీగలవేణి, మిడ్‌వెస్ట్ గ్రానైట్ యాజమాన్యం 20బెంచీలతోపాటు ఒక డెల్ కంప్యూటర్‌ను బహూకరించారు.